# 8

# అన్నింటిలోను దేవుని మహిమపరచుడి

# (1 పేతురు 4:1-11)

వయసులో ఉన్న ఒక తండ్రి ఒకసారి ఇలా చెప్పాడు, "నేను జీవితాన్ని గురించి ఒక దృక్పథం కలవాడినై ఉన్నట్టయితే" అని అతడు అక్కర కలిగియున్నాడు. అతడు తన భార్యా పిల్లలతో గడుపుటకు సమయం కలిగినవాడుగా ఎప్పుడూ కనిపించడు. కనీసం వ్యాపార ఒత్తిడిలేనప్పుడు కూడా, బిజీగా ఉండుటకు బలవంతము చేయబడినవాడు. జీవితము కుటుంబము కంటే తన పని చుట్టూ ఎక్కువగా మరిఎక్కువగా తిరుగుచున్నది. జీవితంలో ఎక్కువ ప్రాధాన్యం గల విషయాలను తక్కువ ప్రాధాన్యత గల విషయాలకు గాను వదిలివేస్తున్నాడు. సమస్య ఏమిటంటే వీటిని ఎలా మార్చాలో ఆయనకు తెలియదు. తాను చేయునది ప్రణాళిక బద్ధముగా కాకుండా బలవంతముగా చేసినట్లుంది. ఆయన నమ్మకము మేరకు, తనకు తాను సరియైనవాడిగా నిర్ధరించుకొన్నాడు. అతనికి జీవితముపై ఒక మంచి దృష్టికోణం కావలెను.

ఏదో తప్పు ఉందని గుర్తించేవరకు బహుశ ఎవరూ తమ జీవితాన్ని మార్చుకోవాలనుకోరు. పాపములో సులువుగా పట్టబడినను లేదా జీవితం యొక్క ప్రధానమైన విషయాల నుండి ప్రక్కకు తొలగుట గానీ, చెడు అలవాట్లను మానుకొనుటకు మనకు మూలాధారములు కావలెను. పేతురు తన పత్రిక చదువు వారికి ఒకప్పుడు వారి జీవితాలలో ఉన్న పాపముల పట్టును విరచుటకు వారికి ఎలా పేతురు సహాయపడ్డాడో యిక్కడ చూద్దాము. ఆయన వారికి "అన్నింటి అంతము సమీపమైయున్నది" (4:7) అని జ్ఞాపకం చేసెను. అట్టిది వారి జీవితాలపై ఒక నూతన దృష్టిని ఉంచుతుంది. క్రొత్త నిబంధన సంఘము చాలా ఆసక్తితో ప్రభువు రాకడ కొరకు ఎదురుచూస్తుంది. ఆయన త్వరగా వచ్చుచున్నాడని నమ్ముతుంది.

### క్రీస్తు మనస్సును ఆయుధముగా ధరించుకొనుడి (4:1-3)

ఆయుధాలతో నిండిన యుద్ధములోని మరణాలను మరియు శ్రమలను వీక్షించిన వాడెవడును ఆ కఠినపరీక్షను తేలిక చేయలేడు. పేతురు యుద్ధభూమికి సంబంధించిన పదమును ఎంచుకొని తన పత్రిక చదువు వారిని నైతికముగా మంచితనమునకు, మరియు వ్యక్తిగత చిత్తశుద్ధికి మాదిరులుగా ఉండుడని అర్ధించినప్పుడు పేతురు క్రైస్తవుల పోరాటము యొక్క తీవ్రతను తక్కువ చేసెను. వారందరు క్రీస్తు మనస్సును ఆయుధముగా ధరించవలెను (4:1). ఈ ఆలోచన, క్రీస్తు యొక్క ఉద్దేశముతో తమనుతాము అలంకరించుకొనవలయును. యిలాంటి భావనయే ఫిలిప్పీయులకు 2:5లో తెలియజేయబడింది: "క్రీస్తు యేసునకు కలిగిన యీ మనస్సు మీరును కలిగియుండుడి."

4:1లో పేతురు ఆలోచన అభివృద్ధి క్రమము (1) క్రీస్తు శ్రమల నుండి (2) క్రైస్తవులు క్రీస్తు మనస్సును ఆయుధముగా ధరించుట (3) శ్రమపడుట మరియు పాపమును విడుచుట

వరకు వెళ్ళెను. ఈ ఆలోచనల మధ్య సంబంధమును తెలుసుకొనుట 1వ వచనమును అర్థం చేసుకొనుట కానీ ఈ పనికై పూనుకొనుట కానీ చిన్న విషయమేమీ కాదు. మొదటి రెండు ఆలోచనలు ఈ విధంగా సంబంధము కలిగియుండవచ్చు: క్రీస్తు తన శ్రమలలో వ్యవహరించిన విధానము తన ప్రజలు ఖచ్చితంగా శ్రమపడునప్పుడు వారికి మాదిరిగా ఉంది. ఎప్పుడైతే క్రైస్తవులు శ్రమపడతారో, ఆయన మనస్సును ఆయుధముగా ధరించాలి; సహించుటకే కాదు కానీ శ్రమలపై తన దృష్టిని ఉంచుటకు తన పత్రికలో వేరేచోట్ల చెప్పినట్టు పేతురు క్రీస్తును తన ప్రజలకు మాదిరిగా సూచించెను.

1వ వచనము చివరి భాగము చాలా కష్టమైనది: "... శరీర విషయములో శ్రమపడినవాడు ... పాపముతో జోలి ఇక నేమియు లేకయుండును." ఈ వాక్య భాగము కనీసము రెండు వివరణలకు లోబడియుండినది. (1) బహుశ అర్థమేమనగా శ్రమలు క్రైస్తవులపై వాస్తవమైన మంచి ప్రభావాన్ని కలిగియున్నాయి. ఎవరైతే క్రీస్తు కొరకు శ్రమపడ్డారో, వారు పాపమును ఎదిరించుటకు బలము మరియు తీర్మానము కలిగియుందురు లేనియెడల కలిగియుండక యుందురు. తను పాపము నుండి విడిపోయెను అంటే, ప్రపంచము మరియు శరీరము ఆయనపై ఒకప్పుడు కలిగిన పట్టును మరెన్నడూ కలిగియుండదు అన్న ఆలోచన.

(2) "శరీర విషయములో శ్రమపడెను" వాక్యభాగమందు అర్థానికి వేరొక అవకాశం ఏమిటంటే, మరణానికి రూపకాలంకారము. అది పాపపు ప్రాచీన పురుషుని ఆత్మీయ మరణం. ఈ సందర్భములో, పేతురు పాపమునకు క్రైస్తవుల మరణమును, ప్రభువు నందు తాను గెలుచుకున్న జీవముతో పోల్చుచున్నాడు. తరువాత వచనములో (4:2) ఆయన క్రైస్తవుల జీవితమును వివరించెను. ముందుకు, తక్షణ లేఖన భాగములో (3:21) పేతురు బాప్తిస్మమును ప్రస్తావించెను. రోమా 6లో పౌలు బాప్తిస్మము ప్రాచీన పాపపురుషుని యొక్క మరణంగా మరియు క్రొత్త జీవితానికి పునరుత్థానముగా వివరించెను. రోమీయులకు 6:7 మన ముందున్న వాక్యభాగము వలె ధ్వనించుచున్నది: "చనిపోయిన వాడు పాపవిముక్తుడని తీర్పు పొందియున్నాడు." ఈ వాక్యభాగము యొక్క పదకూర్పు మరియు 1 పేతురు 4:1 యొక్క పదకూర్పు రెండూ కూడ అనేక విషయాలలో సమానమైనవి. అనేక సంవత్సరాలకు ముందు పౌలు రోమాలో ఉన్న క్రైస్తవులకు తన పత్రిక వ్రాశాడు. బహుశ పేతురు దీన్ని చదివివుంటాడు, బహుశ రెండవ వివరణ చాలా సరియైనది.

క్రైస్తవుని పూర్వపు పాప జీవితము, ఏ సందేహము లేకుండా, క్రీస్తునందలి క్రొత్త జీవితాన్ని గూర్చి అభినందించగలవానినిగా చేయును, కానీ పాత అలవాట్లను విడిచిపెట్టుట చాలా కష్టం. "దురాశలకు, తాగితందనాలాడుటకు మరియు పోకిరి చేష్టలకు, తమ జీవితములో గడిపిన గతించిన కాలమే చాలును" అని పేతురు తన పత్రిక చదువరులకు జ్ఞాపకం చేసాడు (4:3). వారి పూర్వపు జీవితాల ఆకర్షణ వారిని వెంటాడుచూ వారి జీవితాలపై భారంగా ఉంది. క్రీస్తునందు జీవితము ప్రాచీన పురుషుని మరణమును కోరుకుంటుంది. వారు ఆ విధమైన జీవితానికి వెనుతిరుగు – లేదా దానితో రాజీపడు శోధనను ఎదురించాలి.

### పోకిరి జీవితాన్ని తిరస్కరించుట (4:4–6)

చిన్న ఆసియాలోని గ్రీకు పట్టణాలలో, సాంఘీక మరియు సామాజిక జీవితము విగ్రహారాధన మరియు త్రాగుబోతుతనము, కాముకత్వము లేదా ఐహిక సుఖభోగముచే

తరచూ జరుగుతుండేవి. క్రైస్తవులు పబ్లిక్ వేడుకలలో మరియు ఆటలలో పాల్గొనుటకు తిరస్కరించుటను వారే స్వయం-సమర్థులుగా భావిస్తున్నారని మరియు సామాజిక స్పృహ లేనివారని అన్యులు తీర్మానించేవారు.

మధ్య రెండవ శతాబ్దమునందలి రెటోరికన్ అయిలస్ అరిస్టడస్ అనువాడు ఆయనున్న ప్రపంచములోని క్షుద్ర పండితులను, నూతన క్రైస్తవులను విమర్శిస్తూ ఇలా అన్నారు,

> వారి ప్రవర్తన పాలస్తీనా దేశంలోని దైవదూషణ చేసిన వారిని పోలి ఉంది. వారు కూడ [క్రైస్తవులు] వారి అమర్యాదను వారి స్పష్టమైన సూచన ద్వారా వ్యక్తపరుస్తారు. అంటే వారు వారిపైయున్న వారిని గుర్తించరు. వారు తమను తామే శ్రమల నుంచి మరియు ప్రతి మంచి నుండి వేరుచేసుకొనిరి.[1]

పేతురునకు దగ్గర సమకాలికుడైన, అరిస్టడస్ ఈ మాటలతో, "అపరిమితమైన ఆ దుర్వ్యాపారమునందు తమతో కూడ మీరు పరుగెత్తక పోయినందుకు వారు ఆశ్చర్యపడుచు మిమ్మును దూషించుచున్నారు" (4:4) అని అపొస్తలులు సూచించినందున, క్రైస్తవులపై దూషణను కుప్పగాపోసెను.

అరిస్టోడజ్చే చెప్పబడిన మౌఖికమైన దూషణ ఒక రకమైనది, కానీ మౌఖికమైన దూషణ అనేది తరచూ భౌతిక దూషణతో కలిసివచ్చేది. క్రైస్తవులు వారి సంఖ్యను గ్రీకు పౌరులలోని పేదలలోను మరియు తొలగించబడిన వారి చేత సంఖ్యను పెంచుకొనేవారు. ఉన్నత శ్రేణి ప్రజలు వారిని ధనహీనులుగా, అధికారహీనులుగా చేయుటకు జాగ్రత్త పడేవారు. ఎవరో ఒకరు పాంపేలో వెసువియస్ కొండ ప్రక్కన పూడ్చబడిన గోడపై ఈ విధంగా పేతురు తన పత్రికను రాసిన తరువాత వ్రాశారు. "పేదలంటే నాకు అసహ్యం, ఎవరైనా ఏమి ఇవ్వకుండా దేనినైనా ఆశిస్తే వారు వెర్రివారు. వానిని చెల్లించి దానిని పొందనివ్వుడి." పేదలుగా క్రైస్తవులు మరి ఎక్కువ మచ్చను కలిగియుండిరి. పేతురు ఈ క్రైస్తవులకు ఎవరైతే క్రైస్తవులను దూషించుచున్నారో వారు "సజీవులకును, మృతులకును తీర్పుతీర్చుటకు సిద్ధముగా ఉన్నవానికి వారుత్తరవాదులైయున్నారు" (4:5) అని చెప్పుచూ ఓదార్పును అందించెను.

20వ శతాబ్దములో నివసించుచున్న క్రైస్తవులకు ఇదంతా ఏమి చెప్పుచున్నది? ఈ క్రైస్తవులు మొదటి శతాబ్దములోని క్రైస్తవుల పోకిరి చేష్టలు, దురాశలు, మధ్యపానము, అల్లరితో కూడిన ఆటపాటలు, త్రాగుబోతుల విందులు, చేయదగని విగ్రహపూజలు మొదలగునవి చేయుటకు బలవంత పెట్టబడిన దానికంటే తక్కువ ఇబ్బంది కలిగనవారైరని. క్రైస్తవులు అనగా ఎవరైతే మద్యపానమును తిరస్కరించి, ఉచిత వినోదమును ఎంచుకుంటారో, ఎవరైతే హింసను, అసభ్యతను చూపే టి.వి ప్రసారాలను తిరస్కరిస్తారో, ఎవరైతే జనుల జూదమును సమర్థించు ప్రభుత్వమునకు వ్యతిరేకించెదరో, భ్రూణహత్యను నిరసించెదరో వారి సిద్ధాంతములు వారు దేనిని సమర్థించెదరో, దేనిని వ్యతిరేకించెదరో అవేవి క్రొత్త ఆలోచనలుగా అనిపించును. ప్రతి యుగములందు వలె 20వ శతాబ్దములోని క్రైస్తవులకు 4:1-6లోని పేతురు హెచ్చరిక అవసరము.

4:6లో మనం యిలా చదువగలము, "మృతులు శరీరవిషయములో మానవరీత్యా తీర్పుపొందునట్లును, ఆత్మ విషయములో దేవునిబట్టి జీవించునట్లును వారికికూడ సువార్త ప్రకటింపబడెను." ఖచ్చితంగా 3:19, 20 యొక్క వివరణచే ప్రభావితం చేయబడే ఈ వచనాన్ని ఎలా అర్థం చేసుకొనగలము. ఒకవేళ ఆ వచనం అర్థం క్రీస్తు పాతాళమునకు వెళ్ళి

తన విజయాన్ని స్పష్టపరచుకొనుటకు పాతాళమునకు వెళ్ళెను, అయితే 4:6 ఆయన అక్కడకు వెళ్ళటం వలన "చనిపోయిన వారు దేవుని సంకల్పము ప్రకారం ఆత్మయందు జీవిస్తారనుటకు సాధ్యమగును." అయితే మనము క్రీస్తు వెలుపల పాపములో చనిపోయి, మరణం తరువాత మారుమనస్సు పొంది రక్షించబడుటకు మరో అవకాశం ఇవ్వబడతాము అని ముగింపును ఇవ్వాలా? కష్టం. లేఖనాలను చాలా సమీపంగా చూసినట్లైయితే క్రియా కాలము యొక్క తేడాను గమనించగలము. సువార్త "చనిపోయిన వారికి ప్రకటించబడింది." పేతురు తన పత్రిక వ్రాసినప్పటికి వారు చనిపోయారు మరియు వారికి సువార్త ప్రకటించినప్పుడు వారు చనిపోయియున్నారు అని ఏ వచనం సూచించదు.

4:6 ఒకవేళ మనుష్యుడు చనిపోయిన తరువాత మారుమనస్సుపొంది, రక్షించబడ వచ్చునని బోధిస్తే; అది వేరొకచోట బైబిల్ బోధను వ్యతిరేకిస్తుంది. హెబ్రీయులకు 9:27, 28 "మనుష్యులొక్కసారే మృతిబొందవలెనని నియమింపబడెను ఆ తరువాత తీర్పు జరుగును; ఆలాగుననే క్రీస్తు కూడ అనేకుల పాపములను భరించుటకు ఒక్కసారే అర్పింపబడి, తన కొరకు కనిపెట్టుకొని యుండువారి రక్షణ నిమిత్తము పాపము లేకుండ రెండవసారి ప్రత్యక్షమగును." యోహాను 5:28, 29లో క్రీస్తు సమాధులలో ఉన్నవారు ఆయన శబ్దము విను సమయమును గూర్చి మాట్లాడుచున్నప్పుడు, మేలు చేసినవారు జీవపునరుత్థానమునకును, కీడు చేసినవారు తీర్పు పునరుత్థానమునకును బయటికి వచ్చెదరు. వేరే వచనాలలో (1 థెస్సలొనీకయులకు 4:13–18; రోమీయులకు 2:3; 14:10; 1 కొరింథీయులకు 4:5; 2 కొరింథీయులకు 5:10; 2 పేతురు 3:7) అదే విషయాన్ని బోధిస్తున్నాయి. పేతురు ముందుగా చనిపోయిన వారికి సువార్తను ప్రకటించాడని ముగించాలి. ఈ జనులు తమ శరీర క్రియలను బట్టి తీర్పు తీర్చబడవలసిన వారైతే వారు పాపములో తప్పిపోయి ఉండేవారు, కానీ వారు సువార్తను విశ్వసించి ఒప్పుకొన్నారు కాబట్టి రక్షించబడతారు. వారు "దేవుని సంకల్పము చొప్పున ఆత్మయందు జీవించుదురు" అని పేతురు చెప్పెను.

**అన్నింటి యొక్క అంతము సమీపమైయున్నదని అర్థంచేసుకొనుట (4:7–11)**

క్రైస్తవులు కేవలం ప్రభువు యొక్క రాకడకై ఎదురుచూచుట లేదుకానీ; వారు ఆసన్నమైన రాకడ కొరకు చూస్తున్నారు. అది ఎప్పుడూ అలాగే ఉంది. పౌలు మొదటి కొరింథీ పత్రికను రెండు అరామిక్ పదాలచే *marana tha* (మరనాథ) ముగించాడు, దాని అర్థం: "ప్రభువా రమ్ము." బైబిల్ చివరి పుస్తకం చివరి వచనాలు: "ఆమెన్, ప్రభువా రమ్ము" (ప్రకటన 22:20). పౌలు యిలా చెప్పాడు, "నేను చెప్పునదేమనగా, కాలము సంకుచితమైనది" (1 కొరింథియులకు 7:29). యాకోబు దీనికి మరికొంత చేరుస్తూ, "ప్రభువు రాకడ సమీపించుచున్నది గనుక మీరును ఓపిక కలిగియుండుడి, మీ హృదయములను స్థిరపరచుకొనుడి" (యాకోబు 5:8) అని చెప్పెను. ప్రారంభ సంఘము క్రీస్తు రాకడ కొరకు ఎదురుచూస్తున్నప్పుడు, ప్రభువు వారికి చెప్పిన విధముగా వారు చేస్తున్నారు. కావున "ఏ దినమున ప్రభువు వచ్చునో, మీకు తెలియదు గనుక మెలకువగా నుండుడి" (మత్తయి 24:42).

2000 సంవత్సరాలు గడిచాయి, ఆయన సంఘము "యేసు వచ్చుచున్నాడు" అని పాడుచూనే ఉంది. సంఘమనేది "మరణానంతర జీవిత చరిత్రగల," అనగా ఇది ఒకరి తరువాత ఒకరికి సంక్రమించేది కాదు కానీ, ఇది ఎల్లప్పుడు అంత్యకాలములో ఉంటుంది.

అంటే వేరొక కాలానికి దీన్ని కొనసాగించలేము. ప్రభువు ఒక దినము వచ్చును ఆ దినమున క్రైస్తవులకు జీవము, దాని దృష్టి వాని బలముచేత తీసుకువెళ్ళును అనునది గూఢమైన అంశము కాదు. అది ఏమిటంటే: "అన్నింటికి అంతము సమీపముగానున్నది" (4:7). ఈ వాక్యమును వెంబడిస్తున్న తక్షణ లేఖనాలు లేదా ఆజ్ఞలు అన్నింటికి అంతము సమీపమైయున్నదను ఆజ్ఞనుండి బలాన్ని చేకూర్చుకుంటాయి.

### స్వస్థబుద్ధి గలవారైయుండుడి

యేసు దయ్యములు పట్టినవాడిని స్వస్థతపరచిన తరువాత, ఆ పట్టణ ప్రజలు బయటికి వచ్చి ఏమి జరిగినదో చూసారని మార్కు దానిని నమోదు చేసెను. వారు బయటికి వచ్చి, సేన దయ్యములు పట్టినవాడిని "బట్టలు ధరించుకొని, స్వస్థచిత్తుడై కూర్చుండియుండుట చూచి" (మార్కు 5:15). తర్జుమా చేయబడిన "స్వస్థచిత్తుడై" అనునది పేతురు 4:7లోని "స్వస్థబుద్ధి గలవారైయుండుడి," లేదా "స్వచ్ఛ మనస్సుగా" (NIV) తర్జుమా చేయబడిన పదములో సరిసమానమైనది. పేతురు తన పత్రిక చదువువారిని స్వస్థబుద్ధియందు వివేకముకలిగి, నిబ్బరమైనవారిగా, నమ్మదగినవారుగా ఉండవలెనని కోరుకొనెను.

బహుశ మనము అన్నింటికి అంతము దగ్గరగా ఉందని తెలిసికొనినప్పుడు "స్వస్థబుద్ధి గలవారై" మరియు స్థిరబుద్ధిగలవారై మెళుకువగా ఉండవలసినవారమైయున్నాము. ఈ మాటలు క్రైస్తవుడిగా జీవితానికి కావలసిన సబబైన మరియు గంభీరమైన సామిప్యమును సూచించెను. విలియమ్‌జేమ్స్ తన పనిలో అనగా *వైరైటీస్ ఆఫ్ రిలీజియస్ ఎక్స్‌పీరియన్స్*, ఆయన "మతసంబంధి" అంటే ఏమిటో అన్వేషించాడు. చాలా అంశములను పరిశీలించి మరియు పరీక్షించిన తరువాత మతము యొక్క అవశ్యమైన గుణము, దానికదే తీవ్రంగా పరిగణించుకోవటం అని. క్రైస్తవ్యం అనేది చింతగల మతం కాదు, కానీ ఇది దాని సందేశమును, దాని అంచనాలను, మరియు దాని నిరీక్షణ, దాని భయమును తీవ్రంగా పరిగణిస్తుంది. ఇటువంటి గుణము దానికదే ప్రార్థన చేయుటకు సహాయము చేయును. ప్రార్థనే మతము యొక్క సారాంశమైయున్నది.

### ఒకరినొకరు మనఃపూర్వకముగా ప్రేమించుడి

ప్రేమ నిర్వచనాన్ని అడ్డగించును అంటే ప్రేమ నిర్వచనాన్ని కోరుకోదు. వేరొకరి మేలుకొరకు చూచుటకై ఒక వ్యక్తిని నిబద్ధతకు గురిచేసేటటువంటి భావావేశాల బంధమును కలిగియుంది, మరియు ఇది స్వయం-సమర్పణ కలిగిన ఆత్మ యొక్క ఔదార్యమును కలిగియుంది. ఇంకా ఎక్కువ చెప్పటం కష్టం. చిన్న ఆసియాలోని సంఘాలు అనుభవిస్తున్నటువంటి సంక్షోభము మరియు హింసాసమయంలో, ప్రేమ ఒకరితో ఒకరిని ముడివేసి, క్రీస్తుతో ముడివేయటం చాలా అవసరమైనది. చిన్నచిన్న లోపాలు, మరియు మానవదోషాలు, శరీరం యొక్క ఐక్యతను పరీక్షించినప్పుడు పేతురు "ప్రేమ అనేక విషయాలను కప్పును అని చెప్పెను" (4:8).

### ఆతిథ్యమిచ్చువారైయుండుడి

కొత్తవారికి, మరియు బంధువులకు, గృహము యొక్క లేదా మనకు కలిగిన దానిలో ఆతిథ్యము ఇవ్వటం అనునది ప్రాచీనకాలము నుండి వుండిన తూర్పుదేశాల ఆచారానికి

దగ్గరగా మరియు త్యాగానికి దగ్గరగా ఉంది. అబ్రహాము గుడారము ద్వారము వద్ద ఇద్దరు క్రొత్తవారు ప్రత్యక్షమగుట ఆదికాండము 18:1-8, ఆచారాలను చక్కగా వివరిస్తుంది. హెబ్రీ రచయిత స్పష్టంగా ఈ సంబంధమును సూచిస్తూ, "సహోదర ప్రేమ నిలువరముగా ఉండనీయుడి, ఆతిథ్యము చేయమరవకుడి, దానివలన కొందరు ఎరుగకయే దేవదూతలకు ఆతిధ్యము చేసిరి" (హెబ్రీయులకు 13:2) అని వ్రాసెను.

ప్రారంభ సంఘములో సంచారము చేయు బోధకులు మరియు ప్రవక్తలు హాజరగుట అనునది పేతురు 4:9లో చూచించిన జాగ్రత్తల వెనుక ఉండి ఉండవచ్చు. యోహాను పత్రిక వ్రాస్తున్న కాలానికి సంచరిస్తున్న బోధకులకు క్రైస్తవులు ఆతిథ్యము ఇచ్చువారుగా ఉండటం సంఘములో అంశముగా మారింది. ఎందుకంటే యోహాను అనేకమైన అబద్ధప్రవక్తలు బయలుదేరారు అని హెచ్చరించాడు (1 యోహాను 4:1). ఈ సంచరించుచున్న ప్రవక్తలలో ఎవరికి ఆతిథ్యము ఇవ్వాలో, ఎవరికి ఇవ్వకూడదో అనే భాగములో యోహాను రెండవ, మూడవ పత్రికలు కొన్ని తికమకలను ప్రతిభింబింపచేసాయి.

**దేవుడు నీకు అనుగ్రహించిన వరమును ఉపయోగించు**

పేతురు క్రైస్తవులు పొందియుండినటువంటి కేవలం రెండు వరాలనే విస్తృతపరిచినప్పటికి (అవి ప్రవచించుట, పరిచర్యచేయుట), ఇతను వేరేవాటిని కూడ గుర్తించాడు అనటంలో సందేహములేదు. క్రైస్తవులు వేరువేరు తలాంతులను కలిగి ఉంటారని, వారి తలాంతు ఏమైనా, దానిని ప్రభువు కొరకు ఉచితంగా ఉపయోగించే బాధ్యత మనకు ఉందని బోధించు విషయం క్రొత్త నిబంధనలోని పట్టువిడువని బోధలలో ఒకటై ఉంది. ఈ క్రింది వాక్యభాగాలలో కొన్ని యోగ్యమైన వాటిని లోతుగా పరీక్షించుట వలన మనము లబ్ధిపొందవచ్చును.

లూకా 12:48లో యేసు హెచ్చరిక మన ఆసక్తి చేజిక్కించుకొనును: "ఎవనికి ఎక్కువగా ఇయ్యబడెనో వానియొద్ద ఎక్కువగా తీయజూతురు." లూకా సువార్తలో తలాంతుల ఉపమానములు ఈ హెచ్చరికను వెంబడిస్తుంది (లూకా 19:11-27); మత్తయి సువార్తలో తలాంతుల ఉపమానమును గమనించగలము (మత్తయి 25:14-30). ఉపమానాల వివరణ లలో భేదము ఉన్నప్పటికి, సందేశము ఒక్కటే: దేవుడిచ్చిన తలాంతులు యజమానునికి పరిచర్యచేయుటలో తప్పిపోవుట దేవునితో మనకున్న సంబంధానికి అపాయకరము.

రోమీయులకు 12:6లో "మనకనుగ్రహించబడిన కృపచొప్పున వేర్వేరు కృపావరములు కలిగినవారమైయున్నాము." తరువాత పౌలు కొన్ని వరాలను మరియు వాటిని వాడుటలో గల బాధ్యతను వివరిస్తాడు. 1 కొరింథీయులకు 12:4 "కృపావరములు నానావిధముగా ఉన్నవి గాని ఆత్మయొక్కటే" అని చెప్పాడు. 12:7లో ఆయన మరికొంత చేరుస్తూ, "అయినను (అందరి) ప్రయోజనము కొరకు ప్రతివానికి ఆత్మ ప్రత్యక్షత అనుగ్రహింపబడుచున్నది."

4:10, 11లో క్రైస్తవులకు పేతురు సూచనలు, దేవుడిచ్చిన వారి తలాంతులను ఉపయోగించుటలో గల బాధ్యతను గూర్చిన అదే పాఠాన్ని బోధిస్తున్నాయి. పేతురు సూచనల మధ్య బేధము, అనగా తాను అన్నింటి యొక్క సంగ్రహముగా పరిగణించిన రెండు వరాలపై తన శ్రద్ధను కేంద్రికరించాడు: ఆ రెండు వరాలు, బోధించుట మరియు పరిచర్యచేయుట. బోధించు వరముగల క్రైస్తవునికి తన బాధ్యత యొక్క తీవ్రతను వ్యక్తపరిచాడు. "ఒకడు బోధించిన యెడల దైవోక్తులను బోధించినట్టు బోధింపవలెను" (4:11). KJV ఈ విధముగా

వివరిస్తుంది, “దైవోక్తులను బోధించినట్లు బోధించవలెను” మరియు NIV “అతడు దేవుని మాటలు మాట్లాడినట్టు మాట్లాడవలెను” అని చెప్పుచున్నది. దేవుడు బయలుపరచిన దానిపైకాక, సువార్తికులు లేదా ఉపదేశకులు మరే ఇతర సందేశముపై ఆధారపడినా, అపొస్తలుల సూచనలను దిక్కరించినవారగుదురు.

క్రైస్తవులందరు మాట్లాడు లేదా బహిరంగంగా బోధించే సామర్థ్యం కలిగియుండకపోవచ్చు. కానీ దేవునికి, తన ప్రజలకు సేవచేయులాగున ప్రతి క్రైస్తవుడు తన తలాంతులను పనిలో పెట్టవచ్చు. “ఒకడు ఉపచారము చేసిన యెడల దేవుడు అనుగ్రహించు సామర్థ్యమునొంది చేయవలెను” (4:11) అని పేతురు చెప్పెను. “ఉపచారము చేయు” అనుపదము “డీకన్” (పరిచారకుడు) అను గ్రీకుపదము యొక్క క్రియారూపము. పేతురు పరిచారకుల యొక్క బాధ్యతలను పరిమితం చేయలేదు, పరిచారము చేయుట దేవుని యొక్క రాజ్యములో గొప్ప స్థితికి చేరుట (మత్తయి 20:25, 26). మనము దేవునిని తృప్తిపరచగోరువారమైతే, మన నిరీక్షణకై ప్రతివాదము చేయుటకు మనము కలిగియున్న తలాంతులను ఉపయోగించాలి.

## ముగింపు

క్రైస్తవుల శ్రమలు మరియు ప్రభువు రాకడ అను రెండు విషయములు మొదటి పేతురు పత్రికలోని ముఖ్యాంశమై ఉన్నది. ఇవి పేతురు 4:1–11లోని సందేశము యొక్క మూలాధారములు. క్రీస్తు శ్రమలను ఉదహరించుట ద్వారా పేతురు క్రైస్తవులను వారి పాపము విషయంలో అనగా వారి జీవితముపై ఆధిపత్యము సాధించిన వాటి విషయములో మరణించమని వేడుకొనెను. ఒకవేళ దేవుని ప్రజలు పేతురు మాటలు వినినట్లయితే వారు పరిశుద్ధ జీవితములను సాగించుటకు నూతనమైన పట్టుదలతో వారిపట్ల ఆధిపత్యము చేస్తున్న వ్యతిరేకతకు మరియు హింసకు సమాధానమిచ్చెదరు.

ఎందుకంటే, పేతురు మరియు మొదటి శతాబ్దపు క్రైస్తవులు ప్రభువు త్వరగా రానున్నాడని నమ్ముచున్నారు, అపొస్తలుల హెచ్చరికలలో అత్యవసరత ఉంది. మనము కొద్దిసమయాన్ని మాత్రమే కలిగియున్నాము. ఏదైతే చేయవలసియున్నదో అది త్వరగా చేయవలసియున్నది. ఎవరైతే రక్షించబడవలసినవారున్నారో వారు బోధింపబడ వలసియున్నది. ప్రభువును ఎదుర్కొనుటకు తమనుతాము సిద్ధపరచుకోవలెను. క్రీస్తు వారి జీవితాలకు మిక్కిలి ఆనందమును తెచ్చియున్నాడు, కానీ తరువాత ఆయన, “ప్రస్తుతమున కొంచెము కాలము … నానావిధములైన శోధనలచేత మీకు దుఃఖము కలుగుచున్నది” అని 1 పేతురు 1:6లో పేతురు వారికి జ్ఞాపకం చేసాడు. శ్రమలు కొంతకాలము మట్టుకే, అన్నింటికి అంతము సమీపమైయున్నది. అప్పుడు ఇప్పుడు సంఘము యొక్క సమాధానము ప్రభువు త్వరగా వచ్చుచున్నాడు. మనము అంత్యకాలములో జీవించుచున్నాము. ఈ విషయమును తెలుసుకున్న క్రైస్తవునికి తగిన జీవన దృక్పథము ఏర్పడుతుంది. అతడు దీనిని పొందివున్నాడు, దీనిని తెలుసుకున్నాడు, తన జీవితములో ఏమి చేసాడు అన్న విషయాలను అతడు అవలోకిస్తాడు “ఆమేన్. రమ్ము, యేసు ప్రభువా.”

---

సూచన

[1]Aelius Aristides *Orations* 46.